# బుజ్జిగాడు

శ్రీనామసేవ హరికృష్ణ

దేనికో బుజ్జిగాడు ఏడుస్తున్నాడు.

ఎందుకేడుస్తాడూ? అమ్మ కొట్టింది. ఎదుకు కొట్టిందీ?

ఒకేమాట జవాబుగా దొరకనిది ఈ ప్రశ్నకే–

ఎన్నో కారణాలతో బుజ్జిగాడిని అమ్మ కొడుతుంది. బుజ్జిగాడు ఏడుస్తాడు– ఎందుకేడుస్తున్నాడో కాస్సేపటికి అమ్మకర్ధం కాక దేనికో తను కొట్టిన విషయం మరిచిపోయి, దేనికోసమో ఏడుస్తున్నాడని

–నన్ను నరకంలో పడేస్తున్నాడు వెధవ–

–ఒక్క నిముషం నిమ్మళంగా పని జేసుకోనీడు

–అటు బాబుగారు దొరలత్లే!– సంపాదించేది గింతయినా

ఎంతో అన్నట్టు ఎప్పుడో యిల్లు జేరతారు– ఇంట్లో అన్నీ నా నెత్తినే– (అప్పుడే వుయ్యాల్లో చంటిదీ ఏడిచి కోపాన్ని నశాళానికి అంటేలా జేస్తుంది(?)) మధ్యలో ఇదొకటి! (?) దాన్నేం అనలే

'నువ్వు నోర్మూయ్‌రా వెధవకానా' నని బుజ్జిగా వీపు ఢడేలుమని ఒకే మోత మోగించి పదిహేనునిమిషాలు అలా దాని ప్రకంపనాల్లా, ఏది తిడుతూ ఆడిపోసుకుంటూ పని జేస్తూంది.

చేయి సరిగా ఆడక నూనెగిన్నె ఒలికి నేలంతా నూనె–

ఇక దాన్ని కాస్సేపు తిట్టుతూ– ధరల్ని ఎప్పుడి కానీ రేషనులో దొరకని ధరల్ని ఏకరువు పెడుతూంది

ఇప్పుడు బుజ్జిగాడు ఏడవలేదు. 'ఏడుపు ఏడ విధాల చేటు' అని

బామ్మ వుండగా ఏదో విషయంలో అంటూ వుండేది. అప్పుడైతే 'చేటా?' అని ఆశ్చర్యం! దెబ్బల పడి – ఏడుస్తే మళ్ళీ ఏడుపెందుకని మరో దెబ్బ. ఇంక మళ్ళీ పడ్డ దెబ్బ కంటే శాపనార్థాలూ తిట్లూ ఎక్కువగానే బాధిస్తాయి–

• అయితే అర్థమే అవదు– ఎందుకిలా జరుగుతుందో?


బుజ్జిగాడి మస్తిష్కంలో పెద్ద క్వశ్చిన్ మార్క్!

మొత్తానికి 'ఏడుపు చేటు' అని ఖరారు చేసికొన్నాడు.

బుజ్జిగాడు నెమ్మదిగా స్కూలు కెళ్ళటానికి రెడీ అయ్యాడు. టిఫిన్ బాక్సు అడగాలి. అడిగితే ఎలా? అసలే కోపంగా వుంది. రెణ్ణిమిషాలు కూర్చున్నాడు.

మరొకటి కూడా మనసులో తొలుస్తూనే వుంది– ఎక్కాల పుస్తకం కొనాలి– నిన్నట్నుండి ఎం ప్రయత్నం చేసినా అమ్మ శాంతంగా కనిపించలే. రోజూ యింతే.


అందుకే చాలా మంది పిల్లల్లా తనేం కొనటంలేదు. ఈ విషయం అమ్మకు తెలుసో? తెలియదో?



అమ్మా-' మెల్లగా పిలిచాడు స్కూలుకు
ఐమయిపోతూంది లేటుగా వెళ్తే పనిష్మెంటు
ఏకోవాలి!- త్వరగా టిఫిన్ కారీరు యిచ్చేస్తే
ఁతాగా- నాకు ఇంకా ఏం కావాలో నేను
వగక్కర్లేదా ఎక్కాల పుస్తకం లేకుండా వెళ్తే
ఁ్కల మిస్ 'స్టాండ్ అప్ ఆన్‌ద బెంచ్'
ఁటుంది ఇక ఆపూట అంతే! నా కెంత
ఁ్గవుతుందో అపుడు నన్ను చూశావంటే
ఏమాత్రం ఎగ్గవదూ?-'
యింకా ఏవేవో మాటలు మనసులోనే పుట్టి
క్కడికే ఆగిపోతున్నాయి 'ఏవిటి?' అంది వంట
ఁలోంచే- లోపల ప్రక్కింటావిడా వుంది!
ఇద్దరూ ఏదో ప్రయోగం చేస్తున్నారల్లే వుంది
'ఏం ప్రక్కింటావిడకి ఆ వంటకం యిప్పుడే
ఁ్పించకపోతే- నన్ను స్కూలుకు పంపించాక
ఏరు అద్దు వస్తారూ?'అని మళ్ళీమనసు
లచేసింది
వంట గదిలోంచి తల బయట పెట్టింది అమ్మ
మనసుతో అనుకున్నది అమ్మకు తెలిసి
'యిందేమో అని భయపడ్డాడు
ఏవిటలా దయ్యంలా నిలబడక పోతే -
డగొచ్చుగా?
స్కూలుకెళ్ళవా? ' ఎంటికథా'' గుద్దురుముతూ
'స్తు మెల్లిగా అంద
'మరె- ఎక్కాల పుస్తకం మా టీచరు
ాక్లాస్లోకి రానీదు మమ్మీ '
ఎగబడుతూ ఉబికి వస్తున్న
న్నీళ్ళనాపుకుంటూంటే గొంతు బొంగురు పోయి -
ఁరో మాట రాలేదు
'ఛీ ఛీ. రెండు నిముషాలు ఏడవకుండా
ఁండలేవు చిన్నదానికీ పెద్దదానికి-
ఆడపిల్లలా ఏడుస్తూ నా ప్రాణాలు
ీ తీస్తున్నావ్-
నిన్నిపుడేమన్నానని ఏడుపు - అడిగేది సరిగా
ఁడగరాదూ?
ఎక్కాల పుస్తకం- డబ్బులు డబ్బులు-
పీక్కుతిను'
ఆయనేమో ఇల్లూ ఆలూ అక్కర్లేకుండా
సెర్చులు రిసెర్చులూ
ఇదిగో పావలా ఇదే ఆఖరు మళ్ళీ అదీయిదీ అంటే
యిన్న తీసిచ్చిన పెన్ను వుందా—దానం చేస పుణ్యాం
ట్టుకున్నావా? అరిచినట్టుగా అన్నది అమ్మ
ప్రక్కింటావిడా చూస్తూ వున్నది
'వుంది' మెల్లిగా గొంతు పెగిల్చి చెప్పాడు
'లేదు- మా తెలుగు టీచరుకిచ్చాను తిరిగి
యింకా యివ్వలేదు!' అంటే నమ్ముతుందా? ఊహు-
మళ్ళీ నాన్న వచ్చేక చెప్పాలి- ఈ రోజుకు పెన్సిల్!
'టిపిన్ బాక్సు' మళ్ళీ అడగాల్సి వచ్చింది తనే
'ఆ ఆ అదొకటి బాగా
అడుగుతావు' ఏడవకుండా
ఒక్కటి కాదండి! ఎన్ని తల నెప్పులో! ఆయనకేమివి
తెలియవు రీసెర్చు రీసెర్చు అని రెండ్రోజులో,
మూడ్రోజులో ఇంటికి రారు అదీ ఎప్పుడో రాత్రి
యిదిగో వీడు! నా పాలిట భూతం క్రొత్తగా ఒకటి
పుట్టింది- దాన్నీ చూసుకోవాలా?
ఏదైనా కాస్త హెచ్చు తగ్గులయితే సవతి
కొడుకును ఎంత ఏడిపిస్తుందో అంటారు వీడికి
సంవత్సరం కూడా నిండక ముందే నేను తగలడ్డాను
అప్పట్నుండి- ఏం లోపం రాకుండా చేయాలనే
చేస్తున్నా- చూస్తున్నారుగా- మాటకి ఏడుపు- ఎంత
కాదనుకున్నా
'నిజమే అయితే నీ పెళ్ళినాటికి వీడు సంవత్సరం
పిల్లగాడా? బుజ్జిగాడికి మనసంతా ఎలాగో వుంది
అమ్మ- అమ్మ కాదా?
ఎందుక్కాదు? సవితి కొడుకంటే ఎవరు? నేనా?
ఎందుకు వాళ్ళ మాటలలా వున్నాయి?
ఎమిటో గందరగోళంగా తయారయింది మనసు
ఎక్కాల పుస్తకం కొనుక్కున్నాడు-
యింట్లోనే లేటయిపోయింది ఎంత
పరిగెట్టుకెళ్ళినా స్కూలులో ఆలస్యానికి
పనిష్మెంటు తప్పలేదు
లెక్కల టీచర్ వచ్చీరాగానే 'ఎక్కాల పుస్తకాలు
తెచ్చుకున్నారా?' అంది
'యస్ టీచర్' అంతా కోరస్‌గా అన్నారు
'సరే- ఎక్కాల పుస్తకాలు తియ్యండి- నేను
చెబుతాను మీరంతా వంతగా-చెప్పాలి''
'యస్ టీచర్' మళ్ళీ అదే ధ్వని
టీచర్ బుజ్జి దగ్గరికొచ్చింది నీ ఎక్కాల
పుస్తకమిలా తే!
బుజ్జి మనసు విలవిలలాడింది అయినా తప్పదు
ఇవ్వాలి ఇచ్చాడు టీచర్ ఎక్కాలు చెబుతూ వుంది
అంతా చెబుతున్నారు వంతగా బుజ్జికి మాత్రం
కంపరం పోలేదు బ్యాగు తగిలించుకుని ఎలాగూ
వస్తారు- అందులో కథలూ నవలలూ వుంటాయట-
ఒక్క ఎక్కాల పుస్తకం వుండకూడదూ- అదీ
ఒప్పజెప్పాలిట అంతా రేపటి క్లాసులో! చూడకుండా!
మరి టీచరు చూసి చెబుతోందేమిటి! తెలుగు
టీచరు పెన్ను ఇవ్వలేదు లెక్కల టీచరూ ఈ
పుస్తకం ఇవ్వదు టీచరును ఎలా ధైర్యంగా
అడగటం? అమ్మో!
అయినా యింటికెళ్తే- ప్రొద్దున పావలా పెట్టి
కొనుక్కున్న ఎక్కాల పుస్తకం ఏదీ అంటుంది
అమ్మ వీపు వాగుతుంది!
వాగింది! అమ్మా!'' అన్నాడు
బుజ్జి- అనుకోకుండా పడిన దెబ్బకి 'అందర్తోపాటూ
ఎక్కాలు వంత చెప్పకుండా బొమ్మలా
కూర్చున్నావేం?' అరుస్తూంది టీచరు
ఎక్కాల పుస్తకం లేక యింట్లో అమ్మతో దెబ్బలు
తిన్నాడో వంత చెప్పనందుకు టీచరు కొట్టిందో
బుజ్జిగాడికి మాత్రం కాస్సేపటి వరకు అర్థం కాలేదు!

* * * * *

బుజ్జిగాడి నాన్నగారికి 'వైవా' జరుగుతోంది
పిహెచ్‌డి అవార్డు రాబోతోంది- ఆరేళ్ళ పరిశ్రమకు-
అతని సబ్జక్టు, తల్లితండ్రులంతా చదవాల్సిన
పుస్తకంగా రూపొందబోతోంది
అతని 'చైల్డ్ కేర్' మీద ఆరేళ్ళ కృషి! బుజ్జిగాడికీ
ఆరో ఏడు నిండుతోంది''



## ఎలక్ట్రిక్ మోటారుకారు

1981లో మల్కియత్‌సింగ్ అనే చండీఘర్‌కి చెందిన ఒక ఇంజనీరింగ్ విద్యార్థి, దివాకర్ అనబడే స్థానిక వ్యాపారి కలసి ఒక పాతకారు పెట్రోల్ ఇంజన్ స్థానంలో లెడ్ యాసిడ్ బ్యాటరీలతో కూడిన ఎలక్ట్రిక్ మోటారు అమర్చారు ఈ కారు గంటకి 65 కి మి వేగంతో నడచి అప్పటి ధరల ప్రకారం ఒక కిలో మీటరు పోవ డానికి 3 పై ఖర్చు అయింది బ్యాటరీలు రీచార్జ్ చేయడం తేలికే మెయిన్ స్విచ్‌కి ప్లగ్ చేస్తే బ్యాటరీలు రీచార్జ్ అవుతాయట మూడు సంవత్సరాల పరిశోధనతో మల్కియాత్, దివాకర్ కలసి భారతదేశంలో మొట్ట మొదటి ప్రోటో టైపు కారును తయారుచేశారు 5 హె పి మోటార్ 2 ఆర్ వి బ్యాటరీలతో అమర్చిన ఈ రెండు సీట్ల మోటారు కారుని గంటక 58 కి మి వేగంతో 150 కి మి వరకు రీచార్జ్ చేయకుండా నడపవచ్చు